క్లుప్తంగా

ఉపాధి హామీ పనుల ప్రారంభం



వేతనదారులకు సూచనలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: చీపురుపల్లి మేజర్ పంచాయతీలో ఉపాధిహామీ పథకం పనులను వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయు డు, పార్టీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ సోమవారం ప్రారంభిం చారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వల సలను నివారించేందుకే ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో పనులు కల్పిస్తోందని చెప్పారు.ప్రభుత్వం నిర్దేశించిన గరి ష్ఠ వేతనం అందేలా కొలతల ప్రకారం పను లు చేయాలని వేతనదారులకు సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పతివాడ రాజారా వు, గిరడ రాందాసు, ముల్లు పైడిరాజు, రౌతు పైడిరాజు, కరణపు ఆదినారాయణ, మీసాల శీతారాం, ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఏపీఓ నరేంద్రకుమార్

మెరకముడిదాం: మండలంలోని భీమవరం గ్రామంలోని చెరువులో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఇన్‌చార్జి ఏపీఓ నరేంద్రకు మార్ సోమవారం పరిశీలించారు. వేతన దారుల మస్తర్ల సీట్లను తనిఖీ చేశారు. అనం తరం ఆయన వేతనదారులతో మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్నవారే పనులకు హాజరు కావాలని, ఇతరుల జాబ్‌కార్డుపై పనులకు హాజరు కావద్దని అన్నారు. టెక్నిక ల్, ఫీల్డ్‌అసి స్టెంట్లు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తే ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ఠ వేతనం అందు తుందని చెప్పారు. ఫీల్డ్ అసిస్టెంట్ సత్య నారాయణ ఆయన వెంట ఉన్నారు.

మాజీ సర్పంచ్ మృతి



పెంటంనాయుడు(ఫైల్)

జామి: మండలంలోని కొత్తభీమసింగి గ్రామ మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ సీనియ ర్‌నేత జొన్నాడ పెంటం నాయుడు సోమవారం ఆయన స్వగృహంలో మృతిచెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతున్నా రు.ఈయన జామి పీఏసీఎస్ అధ్యక్షుడిగా పని చేశారు. వైఎస్సార్‌సీపీ మం డల కన్వీనర్ గొర్లె రవికుమార్,డీసీసీబీ డైరెక్టర్ పొంద్రంకి సంజీవి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు తదితరులు ఆయన భౌతికకాయం వద్ద నివాళులర్పించి, సంతాపం తెలిపారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

వైద్యశిబిరం



శిబిరంలో సుగర్ పరీక్షలు చేస్తున్న సిబ్బంది

గజపతినగరం: ప్రముఖ వైద్య నిపుణుడు, జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ బీఎస్సార్ మూర్తి జయంతిని పురస్కరించుకుని స్థానిక శ్రీనివాస నర్సింగ్ హోమ్‌లో సోమవారం ఉచిత డయాబెటిక్ వైద్యశిబిరం నిర్వహిం చారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారికి వైద్యసిబ్బంది సుగర్ పరీక్షలు చేశారు. తీసు కోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. నిర్వాహకులు బెల్లాన లక్ష్మీనరేన్, తదితరులు పాల్గొన్నారు.

'నా భూమి-నా హక్కు' బుక్‌లెట్ల అందజేత



'నాభూమి-నా హక్కు' బుక్‌లెట్లతో న్యాయవాదులు

శృంగవరపుకోట: విశాఖపట్నం బార్ అసోసి యేషన్ సమకూర్చిన, పతివాడ వెంకట గిరిధర్ రచించిన 'నా భూమి నా హక్కు– నా ఇష్టం బుక్‌లెట్లను స్థానిక కోర్టులో న్యాయ వాదులకు బార్ అసోసియేసన్ అధ్యక్ష్యుడు అల్లు సత్యాజీ సోమవారం అందజేశారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి డబ్ల్యూ ఎస్.శర్మ, సీనియర్ న్యాయవాదులు మండా కామేశ్వరరావు, వారాధి ఈశ్వరరావు, బోని శేఖర్‌బాబు, బొబ్బిలి రామ్మకృష్ణ, యస్.రామ కృష్ణ పాల్గొన్నారు.

సారా కేసులో ఒకరికి రిమాండ్

కొత్తవలస: మండలంలోని అర్ధన్నపాలెం గ్రామంలో పి.అప్పలరాజు అనే వ్యక్తి సారా తరలిస్తుండగా ఎస్ఈబీ పోలీసులకు సోమ వారం పట్టు బడ్డాడు. ఎస్ఐ సీహెచ్.రాజేష్ తెలిపిన వివరాలు.. అజ్ఞాత వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు మాటువేసి అప్పలరాజు సారా తరలిస్తుండగా పట్టుకు న్నారు. నిందుతుడి నుంచి 5 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, కొత్తవలస న్యాయస్థానం లో హాజరు పరిచారు. నిందితుడికి కోర్టు రిమాండ్ విధించిందని ఎస్ఐ తెలిపారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి పెద్దపీట

- అర్హులందరికీ పథకాలు అందించాం
- సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు చేరువ
- 'గ్రామసందర్శన'లో ఎమ్మెల్యే కడుబండి



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి



భీమాళి గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: గ్రామాల సమగ్రాభివృద్ధికి పెద్ద పీట వేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డికే దక్కుతుందని ఎస్.కోట ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలో ని భీమాళి గ్రామంలో సోమవారం సాయంత్రం గ్రామసందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మె ల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని అన్ని వీధుల్లో ఆయన పర్యటించి గ్రామస్తులతో మాట్లాడి పథకాలు అందుతు న్నాయా లేదా, ఏమై నా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామాలయం సమీపంలో ఏర్పాటు చేసిన సభలో ఆయ న మాట్లా డుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచిం దని చెప్పారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన అనేక పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) విధానంలో భీమాళి గ్రామస్తుల ఖాతాల్లో రూ.10.17 కోట్లు ఈ నాలుగు న్నరేళ్లలో జమయ్యాయని చెప్పారు.పరోక్షంగా మరికొన్ని పథ కాలు, అభివృద్ధి పనుల కోసం రూ.13.16 కోట్లను ప్రభుత్వం ఖర్చించిందని వివ రించారు. గ్రామచరిత్రలో ఏ ప్రభుత్వంలోనైనా ఇం తటి ప్రయోజనం జరిగిన దాఖలాలు ఉన్నాయా అంటూ గ్రామస్తులను ఆయన ప్రశ్నించగా, లేదని వారు బదులిచ్చారు. పార్టీలకు అతీతంగా అర్హులం దరికీ సంక్షేమ పథకాలు అందించామని చెప్పారు. గ్రామసచివాలయాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేశామని, గతంలో ప్రజలు ప్రభుత్వ సేవల కోసం మండల, జిల్లా కేం ద్రాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం సేవలన్నీ గ్రామాల్లోనే అందుతున్నాయని అన్నారు. అవ్వా తాతలు, దివ్యాంగులు, వితంతువులకు ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయాన్నే వలంటీర్లు తలుపుతట్టి పింఛన్ అందజేస్తున్నారని అన్నారు. సీఎం జగన్ మహిళా పక్షపాతి అని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో అధికశాతం మహిళలకే వర్తించే లా చేశారన్నారు. ఎన్నికల సమయం సమీపిస్తుం డడంతో టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి మాయమాటలు చెబుతారని, వారిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ప్రతి ఇంటికీ మేలు చేసిన జగనన్నను మరోమారు ఆశీర్వదించాలని కోరారు.ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీ ఎం.శ్రీనురాజు, సర్పంచ్ కొయ్యాన కృష్ణ, ఉప సర్పంచ్ మిడతాన గణేష్, మండల జేసీఎస్ ఇన్ చార్జి యడ్ల కిశోర్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు తూర్పాటి అప్పలరాజు, నాయకులు గుల్లిపల్లి హరీష్, సూరినాయుడు, బోకం అప్పారావు, పి.వెంకటేష్, కొట్యాడ మహే ష్ తదితరులు పాల్గొన్నారు.

రోజూ 'స్పందన' నిర్వహించండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ పావని

మెరకముడిదాం: ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పనిదినాల్లో రోజూ మధ్యా హ్నం 3 గంటల నుంచి సా యంత్రం 5 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'స్పందన' కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీఓ ఎం.పావని పం చాయతీ కార్యదర్శులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సో మవారం ఆమె సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ 'స్పందన' కార్యక్ర మానికి సచివాలయ సిబ్బంది అంతా హాజరుకావాలని, లేకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. స్పందనలో అందిన వినతులు, హాజరై న సిబ్బంది ఫొటో, హాజరుపట్టికను రోజూ సచివాలయం వాట్సప్ గ్రూపులో మెసెజ్ చేయా లని సూచించారు. అలాగే గ్రామ పం చాయతీల అభివృద్ధి ప్రణాళికల తయారీని వెంటనే ప్రారంభిం చాలని, కులగణనను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశిం చారు. ఆరోగ్యశ్రీ స్మార్టు కార్డుల పంపిణీని వలంటీర్లు ద్వారా పూర్తి చేయించాలని చెప్పారు.ఈఓపీఆర్డీ పుష్పరావు పాల్గొన్నారు.

ఈ–క్రాప్ నమోదు తప్పనిసరి



మాట్లాడుతున్న ఏడీఏ మహరాజన్

గజపతినగరం: రైతులు తాము సాగుచేస్తున్న ప్రతీ పంటను ఈ–క్రాప్ యాప్‌లో నమోదు చేయించు కుని, ఈకేవైసీ చేయించుకోవాలని ఏడీఏ కె.మహ రాజన్ సూచించారు. స్థానిక రైతుభరోసా కేంద్రం లో మండల వ్యవసాయ సలహా మండలి అధ్య క్షుడు సామంతుల పైడిరాజు ఆధ్వర్యంలో వ్యవ సాయ సలహా మండలి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏడీఏ మాట్లా డుతూ పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంట బీమా పొందేందుకు ఈ–క్రాప్ నమోదు తప్పనిసరి అని అన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు(వీఏఏలు) ప్రతీ గ్రామానికి వెళ్లి అక్కడ రైతులతో సమావేశాలు నిర్వహించి, ఈ–క్రాప్ నమోదు చేయించాలని సూచించారు.అ నంతరం ఆయిల్ ఫామ్ పంటకు సంబంధించి ప్రభుత్వం కల్పించే రాయితీలను వివరించారు. స్థానిక పశువైద్యాధికారి బి.వెంకటరమణ, ఉద్యాన వన శాఖ అధికారి రాజశేఖర్, ఏఈఓ, వీఏఏలు, వెటర్నరీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మోడల్ పాలిసెట్‌కు విశేష స్పందన



టాలెంట్ టెస్ట్‌లో ప్రథమస్థానం సాధించిన విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న బాలాజీ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు

గజపతినగరం రూరల్: మండలంలోని మరుపల్లి గ్రామంలో బాలాజీ పాలిటెక్నికల్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన మోడల్ పాలిసెట్‌కు విశేష స్పందన లభించింది. జిల్లాలోని వివిధ ప్రాం తాలకు చెందిన వెయ్యి మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని బాలాజీ విద్యాసంస్థల డైరెక్టర్ రెడ్డి చంద్రశేఖర్, కళాశాల కరస్పాండెంట్ రెడ్డి పావని తెలిపారు. టెస్టులో ప్రథమస్థానం సాధించిన మరు పల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని తపస్వనికి నగదుతో పాటు, ప్రశంసాపత్రం అందజేశారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యా లను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం కృ షి చేయాలన్నారు. జీవన నైపుణ్యాలు పెంపొందిం చుకో వాలని సూచించారు. ఇంత వరకు తమ విద్యాసంస్థ 10 కంపెనీలతో ఎంఎస్‌ఓలు కుదుర్చు కుందని, 2వేల మందికి పైగానే ఉద్యోగ అవకాశా లు కల్పించినట్లు చెప్పారు. భవిష్యత్‌లో కూడా మరి న్ని కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని క్యాంప స్ ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించ నున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాప కులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం



మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు

బొండపల్లి: బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీపీ చల్లా చలం నాయుడు అన్నారు. బాల్య వివాహాల నియం త్రణకు తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారు లతో సమావేశం నిర్వహించా రు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు ఆడ పిల్లలకు, 21 ఏళ్ల లోపు మగ పిల్లల కు ఎక్కడైనా వివాహం చేసేందుకు సిద్ధమైతే వాటిని నిలుపుదల చేయాలని సూచించారు. అలాగే బాల్యవివాహాలతో కలిగే అనర్థాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవ గాహన కల్పించాలని ఆదేశించారు.బాల్య వివాహాలు చేయించే వారిపై చట్టపరంగా తీసుకునే చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఐసీడీ ఎస్ పీఓ ఉమాభార తి, ఏఎస్ఐ ఎల్.గోపినాథ రావు, ఎంపీడీఓ ఎస్.హరిహరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆసరా సంబరాలు విజయవంతం

- డ్వాక్రా మహిళలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



గజపతినగరం: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం: గజపతినగరం నియోజకవర్గంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు విజయవంతమయ్యాయని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య తెలిపారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యా లయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజపతిన గరం, దత్తిరాజేరు, బొండపల్లి, గంట్యాడ, జామి మండలాల్లో ఆసరా సంబరాలకు అధిక సంఖ్యలో డ్వాక్రా అక్కచెల్లెమ్మలు హాజరయ్యారని చెప్పారు. సంబరాలను విజయవంతం చేసిన మహిళలు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మహి ళలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం గట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సీఎం జగన్‌పై వారు చూపిస్తున్న ఆదరణకు సం తోషంగా ఉందని చెప్పారు. కులం,మతం,పార్టీ లకు అతీతంగా, అవినీ తి, లంచాలకు తావులేకుం డా అర్హులందరికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పథ కాలు అందుతున్నాయని, పేద,బడుగు,బలహీనవ ర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. వైఎస్సా ర్‌సీపీ మం డల అధ్యక్షుడు బూడి వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, తు మికాపల్లి, మదుపాడ గ్రామాల సర్పంచ్‌లు బెల్లాన త్రినాథరావు, కడుపుట్ల పైడిపునాయుడు, పార్టీ సీనియర్ నాయకులు కె.రామునాయుడు, పి.గురు నాయుడు, డి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఆనందంగా ఉంది

దత్తిరాజేరు: మండలంలో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు ఊహించిన దానికంటే విజయవంతమయ్యాయని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీ సీ రౌతు రాజేశ్వరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వారు విలే కరు లతో మాట్లాడారు. 12 వేల మందికి పైగా డ్వాక్రా సంఘాల మహిళలు ఈ సంబరా లకు హాజరయ్యారని, వారందరికీ పేరుపేరునా కృత జ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, ఎంపీటీసీ వంగపండు కృష్ణమూర్తి నాయుడు, గొభ్యాం సర్పంచ్ లక్ష్మునాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, మండల జేసీఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్రుడు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు దత్తి చిరంజీవి, సీనియర్ నాయకులు సామిరెడ్డి ఈశ్వరరావు, నర సింగరావు,మహేష్ పాల్గొన్నారు.



దత్తిరాజేరు: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రాజేశ్వరి

మైదానాన్ని తలపించేలా..



చిత్రంలో క్రికెట్ మైదానంలా కనిపిస్తున్నది కొత్తవలస మండలం, వీరభద్ర పురం గ్రామంలోని చెరువు. నీటి ఉపరితలంపై పెరిగిన నాచు అజొల్లా మాదిరిగా తేలియాడుతూ చెరువంతా పచ్చగా కనిపిస్తోంది. అటువైపు వెళ్లేవారు మైదానంలా కనిపిస్తున్న చెరువును ఆసక్తిగా తిలకిస్తున్నారు.

– కొత్తవలస

వైభవంగా ముత్యాలమ్మ తీర్థం



పూజలందుకుంటున్న ముత్యాలమ్మ తల్లి

కొత్తవలస: మండల కేంద్రంలోని కుమ్మరిబం జిరి సమీపంలో ముత్యాలమ్మతల్లి తీర్థం సోమ వారం వైభవంగా నిర్వహించారు.అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. చుట్టు పక్క గ్రామాలకు చెందిన భక్తులు అధిక సం ఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకు న్నారు. ఆలయ ధర్మకర్త ఈశ్వరరావు ఏర్పాటు చేసిన మహిళల కోలాటం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నేటి నుంచి ఆలయ ప్రతిష్ఠోత్సవాలు

దత్తిరాజేరు: మండలంలోని విజయరాంపురం లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న అభ యాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ఠోత్సవాలు మంగళవారం ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. తొలిరోజు ప్రత్యేక పూజలు, బుధ వారం అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ, అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

చీపురుపల్లి: స్థానిక మేజర్ పంచాయతీలో పారిశు ద్ధ్య పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. ఈనెల 10న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ చీపురు పల్లి మేజర్ పంచాయతీపై సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అన్ని వార్డుల్లోనూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈనేపథ్యంలో అధికారులు ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారం భించారు. దాదాపు 60 మంది పారిశుద్ధ్య కార్మికు లు, జేసీబీలు, ట్రాక్టర్లను ఏర్పాటు చేసి పనులు చేయిస్తున్నారు. సచి వాలయం-5 పరిధిలోని పాతకుమ్మరివీధి, రెల్లివీధి, అడ్డూరివీధి తదితర ప్రాంతాల్లోని వీధి కాలువల్లో సోమవారం పూడిక లు తీయించారు. ఈ పనులను జిల్లా పంచా యతీ అధికారి శ్రీధర్‌రాజు, ఈఓపీఆర్డీ అన్నపూర్ణాదేవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.వేణుగోపాల్, మేజర్ పం చాయతీ సర్పంచ్ మంగళగిరి సుధా రాణి, వైఎస్సార్‌సీపీ నాయ కులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, బెల్లాన వంశీకృష్ణ, మంగళగిరి శ్రీను, పతివాడ రాజారావు పర్యవేక్షించారు.అన్ని వార్డు ల్లో రోజూ పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని డీపీఓ అధికారులకు సూచించారు. అవసరమైతే మరింత కొంతమంది కార్మికులను బయట నుంచి తీసుకురావాలన్నారు.

క్షేత్ర వైభవాన్ని కొనసాగించండి..



ఎమ్మెల్యే బడ్డుకొండను ఆశీర్వదిస్తున్న అర్చకులు

నెల్లిమర్ల రూరల్: సిబ్బందిని సమన్వయం చేసుకుం టూ పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామ స్వామి దేవస్థానం వైభవాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఇటీవల రామతీర్థం ఈఓగా బాధ్యతలు స్వీకరిం చిన వై. శ్రీనివాసరావు అర్చకులతో కలిసి ఎమ్మెల్యే అప్పలనాయుడును డెంకాడ మండలంలోని మోపాడలో సోమవారం మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకో వాలని సూచించారు. దేవదాయశాఖ ఆధ్వర్యంలో పునఃనిర్మించిన పోలిపల్లి పైడితల్లి ఆలయ ప్రారంభ ోత్సవానికి రావాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ మేరకు ఆహ్వానపత్రిక అందజేశారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ఆశీర్వచనాలు అంద జేశారు. కార్యక్రమంలో సిబ్బంది తులసి, రామారావు పాల్గొన్నారు.

నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

- సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు ప్రొఫెసర్ చంద్రమోహన్



సత్కారం పొందుతున్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు ప్రొఫెసర్ చంద్రమోహన్

విజయనగరం అర్బన్: సాంకేతిక విద్య కోర్సుల్లో ప్రతిభ చూపడంతో పాటు నైపుణ్యాలను మెరుగుప రచుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా లభిస్తాయని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు ప్రొఫెసర్ చంద్రమోహన్ అన్నారు. జేఎన్‌టీయూ గురజాడ విజయనగరం (జీవీ) యూనివర్సిటీలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఫర్ ఇం జినీరింగ్ స్టూడెంట్స్' అనే అంశంపై సోమవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఇం జినీరింగ్ విద్యలో ప్రతిభతో పాటు నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం కీలకమన్నారు. అనంతరం ముఖ్య అతిథిని నిర్వాహకులు ఘనంగా సత్కరిం చారు. విభాగాధిపతి డాక్టర్ సి.నీలిమాదేవి అధ్య క్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.గురునాథ్, సదస్సు కోఆర్డినేటర్ వి.మణికుమార్, విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మార్కెట్ ఆశీలకు వేలంపాట

విజయనగరం: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024–25) గాను మార్కెట్ ఆశీలు వసూలుకు మం గళవారం ఉదయం స్థానిక నగర పాలక సంస్థ కార్యా లయంలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎం. మల్లయ్యనాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు నేరుగా హాజరు కావాలని కోరారు.

చిత్రలేఖన పోటీలకు స్పందన

విజయనగరం అర్బన్: ఆర్టీసీ సంస్థ నిర్వహిస్తున్న రహదారి భద్రతా వారోత్సవాలను పురస్కరించు కుని స్థానిక కస్పా మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన చిత్రలేఖన పోటీలకు విశేష స్పందన లభించింది. అధిక సం ఖ్యలో విద్యార్థులు పాల్గొని చిత్రాలు వేశారు. ఈ సందర్భంగా విజయనగరం డిపో మేనేజర్ జె.శ్రీని వాసరావు మాట్లాడుతూ, రవాణా నిబంధనలపై బాల్యం నుంచే అవగాహన కల్పించుకోవాలన్నారు.

వృద్ధులను కాపాడుకోవడం మనందరి బాధ్యత

విజయనగరం టౌన్: వృద్ధులను కాపాడుకోవడం మనందరి బాధ్యతని శ్రీని వాసా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు ఆర్‌బీ రామానాయుడు అన్నారు. సోమవారం స్థానిక కణపాకలో ఉన్న నవజీవన్ వృద్ధాశ్రమంలో ఉన్న వృ ద్ధులను సత్కరించి, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, డబ్బు సంపాదనలో పడి తల్లిదండ్రులను అనాథాశ్రమంలో వదిలే యడం సరికాదన్నారు. కార్యక్రమంలో చింతపల్లి రమణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల శిక్షణ షెడ్యూల్ మార్చాలి

విజయనగరం అర్బన్: బోధనా తరగతులను పరిశీలించుటకు ఈ నెల 13వ తేదీన నుంచి ఉపాధ్యాయులకు ఇస్తున్న రెండు విడతల శిక్షణ కార్యక్రమాల షెడ్యూల్‌ను వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘ రాష్ట్ర కార్యదర్శి ఈ.రామునాయుడు, జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివా సరావు, వీవీజే సుబ్రహ్మణ్యం సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదో తరగతి బోధిస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు బోధన బాధ్యత ఉందని, ఈ నేపథ్యంలో వార్షిక పరీక్షల అనంతరం శిక్షణ షెడ్యూల్ నిర్వహించాలని కోరారు.